BHARATH SAMACHAR DIGITAL



# మెదక్ రామాలయంలో పద్మాదేవేందర్‌రెడ్డి.. చిన్నారికి ఆశీర్వాదం



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కొలువైన సీతారామచంద్రస్వామిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు ఆశీర్వచనాలు అందించి సన్మానించారు.



### సారె కార్యక్రమానికి హాజరు



అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాల్‌లో సీనియర్ జర్నలిస్టు నాగరాజ్ శర్మ కుమార్తె సారె కార్యక్రమానికి పద్మాదేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, రామాలయ కమిటీ అధ్యక్షుడు బండ నరేందర్, మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, నాయకులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar